


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 14-10-2021 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 29 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## హైకోర్టు సీజేగా జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర
# ప్రమాణ స్వీకారం

విజయవాడ: ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచం దన్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం జగన్, పలువురు న్యాయమూర్తులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రకు గవర్నర్, సీఎం పుష్పగుచ్ఛాలతో అభినందించి శాలువా తో సత్కరించారు. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర 1964 ఆగస్టు 29న ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్‌లో జన్మించారు. బిలాస్‌పుర్‌లోని గురు

తరువాయి 2లో..






# నవతరం మౌలిక సదుపాయాలు దేశానికి పెట్టుబడులు

## రూ.100 లక్షల కోట్ల 'గతిశక్తి' ప్రణాళికకు ప్రధాని శ్రీకారం

## విదేశీ పెట్టుబడులే లక్ష్యమన్న భారత ప్రధాని

దిల్లీ: దేశంలో బహుముఖ అనుసంధానం కోసం ఉద్దేశించిన పీఎం గతిశక్తి కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు దిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ.. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. రూ. 100లక్షల కోట్ల విలువతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని.. 25ఏళ్ల దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. దాదాపు 16 మంత్రిత్వ శాఖల సమన్వయంతో చేపట్టే ఈ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో దేశ మౌలిక వసతుల ముఖచిత్రమే సమూలంగా మారిపోతుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.




నవతరం మౌలిక సదుపాయాలు దేశానికి పెట్టుబడులు తెస్తాయని చెప్పిన మోదీ.. మల్టీమోడల్ కనెక్టివిటీతో మరిన్ని పెట్టుబడులు వస్తాయన్నారు. గతంలో కేవలం 'పనులు జరుగుతున్నాయి' అనే బోర్డులు మాత్రమే చూశారని.. ప్రభుత్వ పనులు త్వరగా పూర్తికావని ప్రజలు భావించేవారని అన్నారు. కానీ, ప్రజల్లో అలాంటి అపనమ్మకాన్ని తమ ప్రభుత్వం మార్చేసిందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. దేశంలో అభివృద్ధి ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని

తరువాయి 2లో..

## ఐటీ శాఖ బ్రాండింగ్ పై ప్రత్యేక దృష్టి : మంత్రి గౌతమ్ రెడ్డి

అమరావతి: ఐటీ శాఖ బ్రాండింగ్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 24 కల్లా వర్క్ ఫ్రమ్ హోమ్ టౌన్ల పైలట్ ప్రాజెక్టు పూర్తి చేయాలని, ఐటీ బ్రాండింగ్ కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం 'వర్కింగ్ ఫ్రమ్ హోమ్ టౌన్ల' ఏర్పాటులో పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టును 29 ప్రాంతాల్లో ప్రారంభించే దిశగా ఐటీ శాఖ కసరత్తు చేస్తుందని అన్నారు. వర్కింగ్ ఫ్రమ్ హోమ్ టౌన్ల విషయంలో భారీ ఎంఎన్‌సీ కంపెనీల నుంచి ఎక్కువ అవకాశాలను అందిపుచ్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.త్వరలో

తరువాయి 2లో..




# గౌతు లచ్చన్న పేరుతో తపాలా కవర్ విడుదల



శ్రీకాకుళం : స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న పై తపాలా కవర్ విడుదల చేశారు. శ్రీకాకుళంలో బాపూజీ కలామందిర్ లో తపాలా శాఖ, ఉత్తర అమెరికా తెలుగు సంఘం సయుక్తంగా తపాలా కవర్ విడుదల కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తపాలా కవర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ లచ్చన్న మహోన్నత వ్యక్తి అన్నారు. కొన్ని పరిస్థితుల రీత్యా కొంత మందికి అనుకున్న పేరు ప్రఖ్యాతులు రాకపోవచ్చు అన్నారు. లచ్చన్న గురుతుల్యులు, త్యాగ శీలి అన్నారు. రంగాను శ్రీకాకుళం జిల్లా నుండి పోటీ చేయించుట తన పదవిని త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు. తమ కుటుంబానికి అత్యంత సన్నిహిత సంబంధం ఉందని ఆయన వివరించారు. పోస్టల్ స్టాంప్ విడుదల వలన దేశ విదేశాల్లో గౌరవం లభిస్తుందని తద్వారా జిల్లా కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని పేర్కొన్నారు. లచ్చన్న పూర్తిగా ప్రజా జీవితంలో ఉన్నారని, లచ్చన్నకు సర్దార్ బిరుదు రావడం జిల్లాకు గౌరవం

తరువాయి 2లో..




## ఏపీలో కొత్తగా 517 కోవిడ్ కేసులు.. 8 మరణాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 38,786 పరీక్షలు నిర్వహించగా.. 517 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 20,58,582 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల ఎనిమిది మంది చనిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 14,276కి చేరింది. 24 గంటల వ్యవధిలో 826 మంది బాధితులు కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6,615 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,88,39,595 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.




# ఉద్యోగుల భద్రతలో సీఎం రెండడుగుల ముందే ఉంటారు

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి: ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో విధానాల అమలును తమ భుజస్కంధాలపై వేసుకున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఉద్యోగులను రాజకీయాల కోసం వాడుకోవడాన్నిముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహించరని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం తాడేపల్లిలో సీఎంఓ అధికారులతో ఉద్యోగ సంఘాల నాయకులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ఉద్యోగుల భద్రతలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండడుగుల ముందే ఉంటారని తెలిపారు. ఉద్యోగులకు ఎప్పుడు ఏ సమస్య ఉన్నా కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సుధీర్ఘంగా ఉన్న ఆర్టీసీ డిమాండ్లను సీఎం జగన్ నెరవేర్చారన్నారు. రెండేళ్లుగా కోవిడ్ వల్ల ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారిందని,

తరువాయి 2లో..

# జీవన ప్రమాణాలు మెరుగు పడాలి - స్పీకర్ తమ్మినేని



శ్రీకాకుళం (పొందూరు) : పేద కుటుంబాల్లో పేదరికం రూపుమాపాలని ముఖ్య మంత్రి ధ్యేయమని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని పొందూరులో వైయస్సార్ ఆసరా రెండో విడత సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ స్పీకర్ తమ్మినేని పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డ్వాక్రా మహిళలకు నమూనా చెక్కులను స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా రెండో విడతలో భాగంగా పొందూరు మండలంలోని 1319 సంఘాలకు 9 కోట్ల 54 లక్షల రూపాయలను మహిళల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బంది గా ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పేదరికం పోయి జీవన ప్రమాణాలు మెరుగు పడాలన్నారు. అవినీతి లేని పాలన అందించి పేదరికాన్ని పారద్రోలుతానని ప్రమాణ స్వీకారం రోజే చెప్పారని ఆయన తెలిపారు. రైతులకు వ్యవసాయం చేసుకునే పరిస్థితులు కల్పించారని, రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చి రుణమాఫీ చేశారని అదేవిధంగా ఉచిత విద్యుత్తును అమలుపరిచారని గుర్తుచేశారు. సుదీర్ఘ పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చి నెరవేర్చుతూ ముఖ్య మంత్రి మంచి పాలన అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల ముందు నిలబడి హామీ ఇచ్చామంటే అది ఒక భగవద్గీత, ఒక బైబిల్, ఒక ఖురాన్ కన్నా గొప్పది అని ఆయన అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పిల్లలకు మంచి విద్యని అందించాలని దానికి కావాల్సిన మంచి వాతావరణాన్ని కల్పిస్తున్నారని వివరించారు. పేదవానికి ఇళ్ళ ఇవ్వాలని ముఖ్య మంత్రి ఆశించారని, అయితే వివిధ కారణాల వలన జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. మహిళలు, రైతులు ఆర్థికంగా బలపడాలని వ్యాపారవేత్తగా తయారవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి బి.శాంతిశ్రీ, తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ కిల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ వండన శ్రీదేవి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, కొంచాడ రమణ మూర్తి, గాడు నాగరాజు, పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ బడాణ సునీలు, లోలుగు శ్రీరాముల నాయుడు, గంట్యాడ రమేష్, తదితరులు పాల్గొన్నారు



## వీడియో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.50 వేలు విరాళం

### - సభ్యుల సంక్షేమమే లక్ష్యం : వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు



విశాఖపట్టణం : నగరంలోని వైజాగ్ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు 50 వేలు విరాళంగా అందజేశారు.. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బుదవారం అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యకు, కార్య వర్గ సభ్యులు కి అంద చేసారు.. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ గత ఏడాది స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ కి 50 వేలు అందజేశామని , ఈ ఏడాది విశాఖ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కి 50000 అందజేస్తామన్నారు.. విడియో జర్నలిస్ట్లు

సభ్యులు సంక్షేమానికి ఈ మొత్తాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.. జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు సాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు.. విడియో జర్నలిస్ట్ లు సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు..

## భారీ అన్న సమారాధన..



కంచరపాలెం : జీవీఎంసీ 53 వ వార్డు పరిధి రైల్వే క్వాటర్స్ వద్ద శ్రీ రామ నవమి కమిటీ వినాయక అసోషియేషన్ రాక్ స్టార్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి వేడుకల్లో బాగంగా బుదవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ అటవీ శాఖ కార్పోరేషన్ డైరెక్తర్ గజ్జ వెంకటరెడ్డి పాల్గొన్నారు . వేడుకల వేల అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు . అంతకు ముందు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు . కార్యక్రమంలో వార్డు నాయకులు సదరం జ్ఞానేష్ , సుశీల , సి.హెచ్ ఆది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారుల తనిఖీల్లో పట్టుబడ్డ నాటు సారా ...





కంచరపాలెం : స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో (సెబ్) అధికారుల ప్రత్యేక తనిఖీల్లో 120 లీటర్ల నాటు సారా గుర్తించినట్లు స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ (సెబ్) ఎస్ .సతీష్ ( ఐపీఎస్ ) పెర్కొన్నారు . ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి మాధవధార ప్రాంతం సెబ్ కార్యలయంలో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు . ఈమేరకు అసిస్టెంట్ ఎన్ ఫోర్స్ మెంట్ సూపరిండెంట్ శ్రీనాధుడు నేతృత్వంతో డివిజనల్ టాస్క్ ఫోర్సు ఇనస్పెక్టర్ కరణం సురేష్ ఆధ్వర్యంలో పరవాడ మండలం తిక్కవనిపాలెం నాయుడు పాలెం కూడలి వద్ద బుదవారం ఉదయం చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో పూరిమడక కు ఒక ఆటో లో ఆరు క్యాన్ లలో త్యరలిస్తున్న 30 వేల విలువగల 120 లీటర్లు నాటు సారా గుర్తించినట్లు వెళ్లడించారు . దింతో నాటు సారా ను స్వాదీనం చేసుకున్న అదికారులు నాటు సారా తరలిస్తున్న ఒక ఆటో తో పాటుగా ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసారు . అలాగే సారా తరలిస్తున్న మండల నవీన్ , ఆటో డ్రైవర్ చేపల సోమునాయుడు , వీరికి సహయం చేసిన మండల నవీన్ ను అదుపులోకి తీసు కుని కేసు నమోదు చేసారు . సమావేశంలో సెబ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జి రావు, అసిస్టెంట్ కమీషనర్ పి.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి పార్కును సందర్శించిన ఆర్డీవో గోవిందరావు



గొలుగొండ : కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్క్‌ను తమ స్నేహితులతో కలిసి నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన అల్లూరి సీతారామరాజు, గంటం దొర విగ్రహాలకి నివాళు లు అర్పించారు.

మొదటి పేజీ తరువాయి

## హైకోర్టు సీజేగా జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర ప్రమాణస్వీకారం

ఘసిదాస్ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ, ఎల్‌ఎల్‌బీ పట్టాలు పొందారు. 2005 జనవరిలో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ద్వారా సీనియర్ న్యాయవాది హోదాను పొందారు. ఆ రాష్ట్ర బార్‌కౌన్సిల్ ఛైర్మన్‌గానూ పనిచేశారు. హైకోర్టు నియమాల రూపకల్పన కమిటీ సభ్యులుగా పనిచేశారు. ఆ రాష్ట్ర అదనపు అడ్వొకేట్ జనరల్‌గా సేవలందించారు. ఆ తర్వాత అడ్వొకేట్ జనరల్‌గా పదోన్నతి పొందారు. 2009 డిసెంబరు 10న ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం అక్కడ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగారు. ఇటీవల ఏపీ హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు

## ఐటీ శాఖ బ్రాండింగ్‌పై ప్రత్యేక దృష్టి : మంత్రి గౌతమ్ రెడ్డి

ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఐటీ శాఖ మంత్రికి వర్కింగ్ ఫ్రమ్ హోమ్ టౌన్ల కాన్సెప్ట్ వివరిస్తానని పేర్కొన్నారు. ఐటీకి ఏపీ చిరునామా అనేలా బ్రాండింగ్ అవసరమని, ఐటీ బ్రాండింగ్‌పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఐటీ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీటీఎస్ ఎండీ నందకిశోర్, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ బంగారు రాజు, ఏపీఎన్ఆర్టీ ఛైర్మన్ మేడపాటి వెంకట్, ఐ.టీ సలహాదారులు విద్యాసాగర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యోగుల భద్రతలో సీఎం రెండడుగుల ముందే ఉంటారు

దీంతో కొన్ని సమస్యలు పరిష్కారం కాలేదని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని, పీఆర్సీ వంటి సమస్యలపై చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 27శాతం ఐఆర్ హామీ సీఎం జగన్ నెరవేర్చారని గుర్తుచేశారు. పీఆర్సీ ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని, మిగిలిన విషయాలను కూడా క్రమ పద్ధతిలో చేస్తామని భరోసానిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వంటివి ఎన్నో కార్యక్రమాలను చేశామని తెలిపారు.

'ఉద్యోగులు లేకపోతే ప్రభుత్వం లేదు. అపోహలు వద్దు. ఎవరేం చెప్పినా నమ్మొద్దు. జీతాల విషయంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగులను మరింత ఆప్యాయంగా సీఎం చూసుకుంటారు. మిగిలిన సమస్యలు నవంబర్‌లోగా తీరుస్తాం. ఏ ఉద్యోగుల సంఘాలు వచ్చినా, ఉద్యోగులు వచ్చినా మేము స్పందిస్తాం. ఇది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్. ఉద్యోగుల సమస్యలపై చర్చలు జరుగుతూనే ఉంటాయి. దాంట్లో దాపరికం ఏమీ లేదు. అది రహస్యమైతే బండి శ్రీనివాస్ (ఏపీ ఎన్‌జీఓ అధ్యక్షుడు) పక్కకి వెళ్లి మాట్లాడే వారు కదా.' అని సజ్జల ప్రశ్నించారు. ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని, డిమాండ్లను కూడా ఇచ్చామని ఏపీ ఎన్‌జీఓ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ తెలిపారు. ఈ రోజు పెద్దలతో చర్చలు జరిపినట్లు, నెలలోపు పీఆర్సీ అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో జాయింట్ స్టాఫ్ మీటింగ్ జరగబోతోందని, దాంట్లో మిగతా సమస్యలు చర్చిస్తామని పేర్కొన్నారు. ఇందుకు తాము సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ప్రభుత్వానికి మంగళవారమే మెమోరాండం ఇచ్చామని, ఈ రోజు చర్చలు జరిగాయని ఉద్యోగ సంఘాల జఘేసీ బొప్పరాజు అన్నారు. తాము 10 సమస్యలను మేము వివరించాము. సీఎంఓ అధికారులతో సజ్జల సమావేశం పెట్టారని, ఈ సందర్భంగా ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకే రోజు జీతం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అందరికీ 1వ తేదీన జీతాలు వేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని పేర్కొన్నారు.

## నవతరం మౌలిక సదుపాయాలు దేశానికి పెట్టుబడులు

ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

రూ.100 లక్షల కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్‌ను ప్రధాని ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. మౌలిక రంగాన్ని సమూలంగా మార్పు చేసి, శాఖల మధ్య సమన్వయంతో గతిశక్తిని చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. అనుమతుల్లో జాప్యాన్ని నివారించి మౌలిక వసతుల నిర్మాణాల్ని వేగంగా, సంపూర్ణంగా పూర్తిచేయడానికి గతిశక్తి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కేంద్రం పేర్కొంది. వీటి ద్వారా చేపట్టే ప్రాజెక్టులతో భవిష్యత్తులో మౌలిక వసతుల ముఖచిత్రమే మారనుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

## గౌతు లచ్చన్న పేరుతో తపాలా కవర్ విడుదల



దక్కిందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి లచ్చన్న అన్నారు. ప్రజా జీవితంలో కుంచితత్వంతో ఉండరాదని సూచించారు. లచ్చన్న చిన్న రాజకీయ నాయకులు కాదని కృష్ణ దాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లచ్చన్న విగ్రహాలు ఎక్కువగా ఉండడం ఆయన సేవల విలువ తెలుస్తోందని చెప్పారు. లచ్చన్న పోరాట యోధుడు, ఆదర్శవంతమైన నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎర్రన్నాయుడు లచ్చన్నను ఆదర్శంగా తీసుకున్నారు. మన చరిత్ర, సంస్కృతిని, సాంప్రదాయాలను తెలుసుకునే అవకాశం అజాది కా అమృత్ మహోత్సవం పెట్టడం జరిగిందన్నారు. యువత అవగాహనకు ఇది దోహదం చేస్తుందన్నారు. లచ్చన్న విలువలు అపారమని, యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన యోధుడు అని పేర్కొన్నారు. చరిత్రను గుర్తిస్తే అది మనలను రక్షిస్తుందని ఆయన చెప్పారు. రైతుల కోసం మహాపోరాటం చేశారని ఆయన తెలిపారు. శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ చరిత్రలో కనుమరుగైన నాయకులను వెలుగులోకి తీసుకురావడానికి ప్రధాన మంత్రి ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. బడుగు వర్గాలు, అక్షరాస్యత తదితర అంశాలపై పోరాడి వ్యక్తి లచ్చన్న అన్నారు. పోస్ట్ మాస్టర్ జనరల్ డా.ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అజాది కా అమృత్ మహోత్సవం, స్టాంపుల సేకరణలో భాగంగా తపాలా కవర్ విడుదల చేస్తున్నామన్నారు. స్వాతంత్ర యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేయుటకు ఎంతో ఉయోగపడుతుందని చెప్పారు. రవి అస్తమించని బ్రిటీష్ దేశాన్ని స్వాతంత్ర సమర యోధులు గడ గడలాడించారని ఆయన పేర్కొన్నారు. బడుగు వర్గాల కోసం గౌతు లచ్చన్న ఎంతో పాటుపడ్డారని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్రలో గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలకు, వారసత్వానికి నిలయమని ఆయన వివరించారు. శ్రీముఖలింగం, శ్రీకూర్మం, తెలినీలాపురం వంటి చారిత్రక ప్రసిద్ధి పొందిన ప్రదేశాలు ఉన్నాయని ఆయన అన్నారు. పోస్టల్ సూపరింటెండెంట్ కె.కాంతారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుని తపాలా కవర్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. లచ్చన్న కార్యదక్షతకు వచ్చిన బిరుదు సర్దార్ అని చెప్పారు. పోస్టల్ స్టాంప్ దేశ విదేశాలకు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, శాసన సభ్యులు కింజరాపు అచ్చన్నాయుడు, డా.బెందాళం అశోక్, మాజీ శాసన సభాపతి కే.ప్రతిభా భారతి, గౌతు లచ్చన్న కుమారులు గౌతు శ్యామ సుందర శివాజీ, మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, గుండ లక్ష్మీ దేవి, కూన రవి కుమార్, గ్రంధాలయ మాజీ అధ్యక్షులు పిరికట్ల విఠల్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు చౌదరి బాబ్జీ, పి.శివ నాగేశ్వర రావు, గౌతు లచ్చన్న కుటుంబ సభ్యులు, పోస్టల్ సూపరింటెండెంట్ జనపాల ప్రసాద్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ డ్రైవర్లు 250మందికి రూ.1,150/- విలువ కలిగిన నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : ఇప్పటివరకు విశాఖ దక్షిణంలో 4800 మందికి కిరాణా కిట్స్ అందించటం జరిగింది. బుధవారం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ డ్రైవర్లు కు రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ లో 250 మంది డ్రైవర్ల కుటుంబాలకు అక్షయపాత్ర సంస్థ ద్వారా జితామిత్ర దాసు & రామ్మోహన్ వాళ్ళ సహకారంతో రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జెట్టి ఎర్రి నాయుడు & తాతబ్బాయి ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....

భారత రాజ్యాంగ ప్రదాత డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన ఆచరణలను అమలు పరచటంలో ప్రతీ రూపాయి పేదవాడిదని, అది ఆ పేదవాడికి చేరేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రతీ నిరుపేదవాడి గుండెచప్పుడు తెలిసిన మహోన్నతమైన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కరోనా ట్రీట్మెంట్ ఆరోగ్యశ్రీ చేర్పించిన ఘనత పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, ఆశాజ్యోతి, అపద్భాంధవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రామ్మోహన్ మాట్లాడుతూ విశాఖపట్నం లో కరోనా బారిన పడిన పేషేంట్స్ కు సుమారుగా 7000 మందికి భోజనాలు మరియు సుమారుగా 18,000 మందికి పైగా కిరాణా సామాన్లు కిట్ వంటి సేవా కార్యక్రమాలు, దేశంలో 54 సిటీలలో రోజుకి సుమారుగా 2,00,000 మందికి భోజనాలు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు 34వవార్డు జివియంసి కార్పొరేటర్ తోట పద్మావతి, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోనీ దేవా, రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జెట్టి ఎర్రి నాయుడు, సెక్రటరీ టి.రాము, కోశాధికారి దేవుడు బాబులి, తాతబ్బాయి, గోవింద్, ప్రసాద్, గణేష్, కామేష్, సిఐటియు శాంసన్, పిఎస్వి.రెడ్డి, సత్య నారాయణ, అప్పలరాజు, మరియు తదితర ఆటో డ్రైవర్లు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో శరన్నవరాత్రి మహోత్సవములు - 2021



విశాఖపట్నం : నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవములు సందర్భంగా నేటి ఉదయం శ్రీ అమ్మవారు గజలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు ఈ సందర్భంగా లక్ష గాజులతో అలంకరణ చేయుట జరిగినది. తదుపరి శ్రీ చక్ర నవావరణ అర్చన లక్ష్మీ హెూమం నిర్వహించుట జరిగినది నేటి అలంకరణ దాతలు శ్రీ ఎస్.వి. నరసింహం ,పవన్ రెడ్డి, జ్ఞానలత, కె.శ్రీనివాస్, ప్రవీణ్ గోవిందు. మరియు రేపు శ్రీ అమ్మవారు విజయలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చెదరు.

# వైయస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా

## పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ



మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

కొయ్యూరు : వైయస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ అన్నారు. వైయస్సార్ ఆసరా పథకం రెండవ విడతలో భాగంగా ఏజెన్సీ మొత్తానికి 14 కోట్ల రూపాయిలు కొయ్యూరు మండలంలోని మొత్తం 679 స్వయం సహాయక సంఘాలకు 3,28,61,000ల రూపాయల నగదు చెక్కును కొయ్యూరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే డబ్బులను ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్కా చెల్లెమ్మలు ఏ అవసరానికైనా ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందన్నారు. మహిళల సాధి కారతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి లక్షలాది మంది తల్లులు ఎవరి మీద ఆధార పడకుండా, వారి సొంత అవసరాలు తీరుతుండడంతో, స్వయం సహాయక సంఘాలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండలం ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపిపి అప్పన వెంకటరమణ, జెడ్పిటిసి వారా నూకరాజు, చింతపల్లి జెడ్పీటీసి పోతురాజు బాలయ్య, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, మండల వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, చింతపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జల్లి హలియారాణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రేగటి ముసిలినాయుడు, కొయ్యూరు మండలం సర్పంచులు ఎంపిటిసిలు, గాడి సత్యనారాయణ, కొప్పు రాజులమ్మ, గాడి అచ్చిరాజు, ధోని బాబ్జీ,దూపం శ్రీను, సావిత్రి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మహాశక్తి కనకదుర్గ అమ్మవారికి

# వెండి కవచం, పాదపద్మాలు సమర్పణ



ఆలయ కమిటీ అధ్యక్ష దంపతులకు శ్రీ కనక దుర్గ అమ్మవారికి సంబంధించిన వెండి కవచం పాదపద్మాలను అందిస్తున్న దృశ్యం

విశాఖపట్నం : అల్లిపురం రైల్వే స్టేషన్ రోడ్డుకి ఆనుకొని వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహాశక్తి కనకదుర్గ అమ్మవారి ఆలయానికి సీతమ్మధార ప్రాంతానికి చెందిన నందిక రత్నహర్ష అలపాన నరేష్ రెడ్డి దంపతులు శ్రీ కనకదుర్గ అమ్మవారికి వెండి కవచం వెండి పాదపద్మాలు భక్తితో సమర్పించారు. వీటిని ఆలయ అధ్యక్షులు మైలపల్లి త్రినాధ్ గురమ్మ దంపతులు స్వీకరించారు అమ్మవారి ఆలయానికి సంబంధించిన పర్వదినాలలో దేవి నవరాత్రులలో అలంకరణకు వినియోగించమని దాతలు కోరారు

ఈ కార్యక్రమంలో...

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్ వి రాజశేఖర్ ఆలయ అర్చకులు టి. సత్యనారాయణ శర్మ కే రవికాంత్ శర్మ ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు అమ్మవారికి వెండి కవచం పాదపద్మాలను సమర్పించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



భీమునిపట్నం : ఆనందపురం మండలం లో గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు, మీసాల రామునాయుడు ఆధ్వర్యంలో 30,మంది,బిజేపి కుటుంబాలనుఅలాగే వేములవలస, ఎల్.వి.పాలెం, పెద్దిపాలెం,మన్నియల పేట, గ్రామలలో బిజేపి పార్టీ సీనియర్ కార్యకర్తల కుటుంబాలనీ కలిసి. వారి యొక్క సమస్యలను తెలుసుకొని అలాగే .వాక్సినేషన్,ఫ్రీ రేషన్ బియ్యం ఫంపినీ విధానం, ముద్ర రుణాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, గురించి, కార్యకర్తలకు,అవసరమైనవి, తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పాడ అప్పారావు, బీజేఎ జిల్లా కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్ ఆనందపురం ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మల్లరాపు క్రిష్ణ, బిజేపి నాయకులు, పి.బాపూజీ,చుక్కరమణ, ఉప్పాడ బంగారి, మండల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో దొంగ నోట్ల చలామణి జోరు




నాతవరం : గ్రామీణ ప్రాంతాల్లో దొంగ నోట్ల చలామణి జోరుగా సాగు తుంది. బుధవారం చమ్మచింత పరిసర ప్రాంతాల్లో...

చేపల దుకాణ దారుడు వంద రూపాయలు దొంగ నోటును చేపలు కొనుగోలు దారులకు ఇవ్వడంతో దాన్ని పరిశీలించిన కొనుగోలుదారుడు షాక్ అయ్యాడు. సంతలే టార్గెట్‌గా దొంగనోట్ల చలా మణిలు జరుగు తున్నాయి.

## నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయం లో

నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూక రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమం లో 98 వార్డ్ కార్పొరేటర్ పి.వి.నరసింహం స్థానిక టీడీపీ నాయ కులు డి.సిద్దార్థ వర్మ, కనకల అప్పల నాయుడు, కుమార్, కాసరపు ఎల్లాజీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ స్కిల్ కాంపిటీషన్ వేదికగా విశాఖపట్నం

## - ఆరు రాష్ట్రాల నుంచి హాజరు కానున్న యువత - ఏర్పాట్లపై చర్చించిన అధికారులు



కార్యక్రమ వివరాలు వీసీ ప్రసాద రెడ్డికి వివరిస్తున్న నగేష్

ఆంధ్రాయూనివర్శిటీ : యువతను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రీజినల్ స్కిల్ కాంపిటీషన్‌కు విశాఖ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. ఏపి, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక,తమిళనాడు,కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన యువత ఈ పోటీలలో భాగమవుతున్నారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వహణపై ఆర్గనైజింగ్ కమిటీ ప్రెసిడెంట్, హెచ్‌పిసిఎల్ జిఎం(హెచ్ఆర్) కె.నగేష్ బుధవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమై చర్చించారు. కార్యక్రమాలను ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా జరపాలని నిర్ణయించారు. నవంబరు 30 నుంచి డిసెంబరు 4వ తేదీ వరకు పోటీలు ఏయూ కన్వెన్షన్ సెంటర్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంతో పాటు పలు ప్రాంతాలలో ఏకకాలంలో నిర్వహించాలని నిర్ణయించారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపి స్కిల్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఇ, ఎస్‌డిఐ, ఏయూ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించడం జరుగుతోందని వివరించారు.ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు అధికంగా ఉప యుక్తంగా కార్యక్రమాల నిర్వ హణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 50 వేల మంది వరకు సందర్శించే అవకాశం ఉందని, విభిన్న రాష్ట్రాలనుంచి నిపుణులు, ఉన్నతా ధికారులు వస్తారని, వీటికి అనుగుణంగా ఏర్పాట్లు జరగా లన్నారు. కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేకంగా వివిధ కమిటీలు ఏర్పాటు చేయాలని, తక్షణం ఏయూలో కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్సిటీ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తా మన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఏపిఎస్ఎస్‌డిసి ఇడి డి.వి రామకోటి రెడ్డి, ఎస్‌డిఐ, ఏపిఎస్ఎస్‌డిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి నగేష్ సత్కరించారు.

# ఘనంగా అన్న సమారాధన



ములగాడ : దసరా ఉత్సవాల్లో భాగంగా పారిశ్రామిక ప్రాంతం శ్రీ సాగరగిరి కనక దుర్గా అమ్మవారి ఆలయ ప్రాంగణం లో విశాఖ జిల్లా తెదేపా కార్యదర్శి, హెచ్ పి సి ఎల్ గుత్తెదారుడు కాకి పోలిరెడ్డి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లి గా సాగర కనక దుర్గా దేవి కొనియాడబడుతుందని అన్నారు. కాకి పోలిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏడాది దసరా ఉత్సవాల్లో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు జోజి బాబు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మడక సూరిబాబు ఆర్థిక సహాయంతో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలిగింపు



పరవాడ : పరవాడ మండలం మడకపాలెం వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు పిఎసియస్ డైరెక్టర్ మడక సూరిబాబు ఆద్వర్యం లో మామిడివానిపాలెం జంక్షన్ నుండి సీరంసెట్టివాణిపాలెం జంక్షన్ రోడ్ కి ఇరువైపులా దట్టంగా బలిసిపోయిన తుప్పలను ,చెట్లను జెసిబి తో తొలగించారు.ఈ ప్రధాన రహదారి గుండా సుమారు 10 గ్రామాలు ప్రజలు ప్రయనిస్తుంటారు.మడక పాలెం, మామిడివానిపాలెం గ్రామప్రజలు పొలం పనులు చేసుకొనుటకు ఈ రోడ్ ను ఉపయోగిస్తుంటారు..దీనిపై స్పందించిన మడకసూరిబాబురోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలిగించారు. ఈయన చేసే సేవలు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రంలో కింతాడ శ్రీను, పచ్చికొరు నూకరాజు, పచ్చికొరు రమణ, గంతకోరు రవి, గొర్లి నందిబాబు, సీరంసెట్టి అప్పలరాజు,జనపరెడ్డి సూరి పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం

**- ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



అగనంపూడి : బాదితకుటుంబానికి ఎట్టి పరిస్థితిలోనూ న్యాయం చేస్తామని ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నగరంలో సంచలనం రేపిన అగనంపూడికి చెందిన మైనర్ బాలిక అనుమానాస్పద మృతికి సంబందించి బాలిక తల్లిదండ్రులు, కాలనీ వాసులు మంగళవారం నాడు విజయసాయి రెడ్డికి సీతమ్మధారలోని తన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లో కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. అబ్యర్ధనపై స్పందించిన విజయసాయి రెడ్డి తాను బుధవారం స్వయంగా సంఘటన జరిగిన స్థలానికి వస్తానని, సంఘటన జరిగిన తీరును తెలుసుకొని న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం అగనంపూడిలో సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడి స్థానికులు, మహిళా సంఘాలు, బాలిక కుటుంబ సభ్యులతో సంఘటన జరిగిన తీరుపై వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మట్లాడుతూ మైనర్ బాలిక మృతి అత్యంత బాధాకరమని అన్నారు. మృతిపై పోలీసులు, బాలిక త్లలిదండ్రులు, ప్రజాసంఘాలు భిన్నా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని బాలికది హత్య అని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయని మరోవైపు పోలీసులు ఇది ఆత్మహత్యగా చెబుతున్నారని అన్నారు. దర్యాప్తు సమయంలో పోలీసలు జాగిలాలు ఉపయోగించలేదని, లిఫ్ట్ లోనూ, మేడపైనా, మరికొన్ని ప్రదేశాల్లో రక్తపు మరకలు ఉన్నాయని అన్నారు పోలీసుల దర్యాప్తుపై తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపద్యంలో పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతానని, హత్యజరిగిన మాట వాస్తవమే అయితే అందుకు కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రశక్తేలేదని అన్నారు. మరోవైపు బాలిక అనుమానాస్పద మృతిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు ఈ తప్పుడు ప్రచారాలు మరింత కృంగదీస్తాయని అన్నారు. సుమారు 2 గంటల సేపు విజయసాయి రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మంత్రి అవంతి శ్రీనివాస్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జివిఎంసి మేయర్ హరి వెంకట కుమారి, రజక సంఘం నేతలు, మహిళా సంఘాలు, కాలనీ అభివృద్ధి సంఘం నేతలు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ తో తక్షణమే సమస్యల పరిష్కారం

**- విజయసాయిరెడ్డి ప్రజా దర్బార్ కు అపూర్వ స్పందన**



సీతమ్మధార : విశాఖ నగరంలో తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి వరుసగా మూడో రోజు విశేష స్పందన లభించింది. సీతమ్మదార రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. గాజువాక తుగ్లాం ప్రాంతం 1993లో ఎపిఐఐసి తీసుకున్న భూములకు ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదు అని జివిఎంసి కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి నేతృత్వంలో నిర్వసితులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకేళ్లి చర్యలు చెపడతానన్నారు. అలాగే సచివాలయలలో పనిచేస్తున్న 20 వేల మంది ఉద్యోగుల క్రమబద్ధీ కరణ సంబంధించిన పరీక్ష ఈ నెలలోనే జరిగే విధంగా చూడలని ఉద్యోగులు విజయసాయి రెడ్డికి విజ్ఞప్తి చేయగా, దానికి సంబంధించి అధికారులకు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం ప్రాంతంలో తాగునీటి సమస్యను జివిఎంసి 68 వ కార్పొరేటర్ అనూష విజయసాయిరెడ్డికి వివరించారు.. దీనికి ఆయన జివిఎంసి అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.. అలాగే వైఎస్ఆర్ సెంట్రల్ పార్కు వద్ద ఫుడ్ కోర్టు తీరిగి ప్రారంభించాల చర్యలు తీసుకొవాలని ఎంపి ని కోరారు.ఫుడ్ కోర్టు గతంలో కోవిడ్ నిబంధనలు వల్ల మూసివేశారని,దీనిపై అధికారులతో మాట్లాడతానని విజయసాయిరెడ్డి చెప్పారు. మత్సకార కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోలా గురువులు మత్స్యకారులకు బిసి-ఏ నుండి షెడ్యూల్ మత్స్యకారులుగా 10% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. మల్కాపురం కి చెందిన బాక్సింగ్ క్రీడాకారిణి బొంగు కల్పిత తాను కోల్ కాతా లో జరిగిన జూనియర్ చెస్ బాక్షింగ్ లో స్వర్ణ పతకం సాధించానని డిసెంబర్ 3 నుండి 9 వరకు ఇటలీలో జరుగు అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి ఆర్ధిక సహాయం అందించాలని కోరారు. కొందరు వ్యక్తిగతమైన సమస్యలు, మరికొందరు తమ ప్రాంతానికి చెందిన సమస్యలు విజయసాయి రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.



# ఆర్టీసి కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**- విఎస్‌పి డిఎంకు సిఐటియు వినతి**



విశాఖపట్నం : రూరల్ డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఆర్టీసి యాజమాన్యం విడుదల చేస్తున్న వేతన సర్క్యులర్ ప్రకారం కార్మికులకు జీతాలు చెల్లించాలని సిఐటియు మద్దిలపాలెం జోన్ అధ్యక్షులు వి.కృష్ణారావు, ఎపిఎస్ ఆర్టీసి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.తులసీరాంలు డిమాండ్ చేసారు. బుధవారం రూరల్ డిఎంని కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కనీసవేతనాలు కాంట్రాక్టర్లు అమలు చేయడంలేదని ప్రతి కార్మికుడి నుండి 700 నుండి 1500 రూ?ల వరకు తగ్గించి జీతాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసి సర్క్యులర్ ప్రకారం 2018 ఏప్రిల్ నుండి పెరిగిన వేతనాలను కార్మికులకు ఏరియర్స్ రూపంలో చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే కాంట్రాక్ట్ అయిపోయిన వారి నుండి వారు కట్టిన డిపాజిట్‌ను కాంట్రాక్టర్‌కు చెల్లించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇఎస్‌ఐ, పిఎఫ్ కార్మికుల నుండి రికవరీ చేస్తున్నా వాటి ఖాతాలకు జమచేయటం లేదన్నారు. వారంతపు శెలువులు, ప్రభుత్వ శెలవులు (లేబర్ హాలీడేస్) అమలు చేయటం లేదన్నారు. 2020 ఏప్రిల్ నెల కార్మికుల జీతాలలో 10శాతం తగ్గించిన దానిని చెల్లించాలన్నారు.



**ఈనెల 20వ తేదీ బుధవారం రోజున జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం మరియు బహిరంగ సభ అనుమతి కొరకు బుధవారం అనకాపల్లి నియోజికవర్గ ఇంఛార్జి పీలా గోవింద్, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రూరల్ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలుసుకొని అనుమతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్ల సురేంద్ర , మాధంసెట్టి నీల బాబు, గాడు అప్పలనాయుడు పొలవరపు త్రినాథ్,పులి వెంకటరమణరెడ్డి, పైడిరాజు, ఎరనాగుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.**

# 4 రకాల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 4 రకాల ఉద్యోగాల భర్తీకి ఒకే నోటిఫికేషన్(నాన్-గెజిటెడ్)ను జారీచేసింది. అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఉద్యోగాలు 6, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్-29, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్-01, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 కింద రెండు ఉద్యోగాల భర్తీకి వచ్చే నెల 12 నుంచి డిసెంబరు 7 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కార్యదర్శి పీఎస్సార్ ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ పురావస్తు శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ వెల్లడించింది.

# ఎయిర్ కార్గో అభివృద్ధి



విశాఖపట్నం : ఛైర్మన్ నేతృత్వంలో విమానాశ్రయ సలహా కమిటీ. ఎం.వీ.వీ సత్యనారాయణ. పార్లమెంట్ సభ్యుడు, విశాఖపట్నం మరియు విమానాశ్రయ సలహా సభ్యులు మరియు ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు పరిశ్రమ ప్రతినిధులు మరియు ఆపాటా సభ్యులు

ఎయిర్‌లైన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎయిర్ కార్గో సర్వీస్ ప్రొవైడర్లు మరియు వినియోగదారులు ఇక్కడ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు

బుధవారం విమానాశ్రయం విశాఖపట్నం విమానాశ్రయంలో భారత విమానాశ్రయ సంస్థ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ సమావేశంలో ఎయిర్ కార్గో సర్వీస్ ప్రొవైడర్ ప్రతినిధులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు ప్రత్యేక ఆర్థిక జోన్ నుండి ఫార్మా పరిశ్రమ మరియు ఇతర పరిశ్రమ. ఈ క్రింది సిఫార్సులు మరియు తీసుకున్న నిర్ణయాలు.

1. విశాఖపట్నం నుండి ఎయిర్ కార్గోకు భారీ సంభావ్యత ఉంది మరియు కనెక్టివిటీ లేకపోవడం వలన మరియు

1) గుళికల ప్యాక్ వంటి సౌకర్యాలు .2) అదనపు గిడ్డంగుల నిల్వ 3) పాడైపోయే సరుకు కోసం వివిధ ఉష్ణోగ్రత నిల్వ కంపార్ట్మెంట్లు. 4) ఎగుమతులు హైదరాబాదు మరియు చెన్నై మీదుగా జరుగుతున్నాయి

విశాలమైన శరీర విమానం లేకపోవడం వల్ల విమానాశ్రయాలు. (బల్క్ కార్గో లోడ్ చేయడానికి).

5) ప్రయాణీకుల సరుకులో కూడా ప్రత్యక్ష అంతర్జాతీయ విమానాలు లేకపోవడం.

6) అంకితమైన కార్గో విమానాలు లేకపోవడం.

7) ఆలస్యమైన కస్టమ్స్ క్లియరెన్స్‌లు. సిబ్బంది కొరత.

8) వైజాగ్ విమానాశ్రయంలో వాల్యూమ్ హ్యాండ్లింగ్ పెల్లెట్ కార్గో పరికరాలు లేకపోవడం.

2). సమావేశానికి హాజరైన పాల్గొనేవారు నెలకు 1200 టన్నుల సరుకును పంచుకున్నారు, వారి ద్వారా రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు

మరియు ఎగుమతి కోసం చెన్నై విమానాశ్రయాలు, తద్వారా వైజాగ్ విమానాశ్రయంలో సౌకర్యాలు మెరుగుపరచడం మరియు కనెక్టివిటీ మెరుగుపడుతుంది వ్యాపారం చేయడం సులభం మరియు వాణిజ్యం మరియు ఉపాధిని పెంచుతుంది.

3. డైరెక్టర్ ఏఏఐ, కె. శ్రీనివాసరావు కార్గో ప్రొవైడర్లతో సమన్వయం చేస్తారని చెప్పారు మరియు ఆందోళనలను పరిష్కరించడానికి మరియు సౌకర్యాలను మెరుగుపరచడానికి పరిశ్రమ.

4. పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో కార్గో సౌకర్యాల మౌలిక సదుపాయాల మెరుగుదలలను చేపట్టడం మరియు ప్రక్రియలను త్వరగా పూర్తి చేయడానికి కస్టమ్స్.

5. ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణ , ఎయిర్‌లైన్స్ మరియు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి సీనియర్ అధికారులతో సమావేశం కావాలని కూడా నిర్ణయించుకున్నారు తదుపరి పరిణామాల కోసం మరియు త్వరలో అంకితమైన కార్గో ఫ్లైట్ ఆపరేటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేయండి.

6) సమావేశం తర్వాత ఇండిగో ప్రతినిధి వారికి అంకితమైన కార్గో అభ్యర్థన లిఖితపూర్వకంగా సమర్పించినట్లయితే అంకితమైన చార్టెడ్ కార్గో విమానాలను ఆపరేట్ చేయడానికి ఆఫర్ ఇచ్చారు.

7) ఎంపీ ఎంవివి సత్యనారాయణ కూడా విశాఖపట్నాన్ని త్వరలో సింగపూర్, దుబాయ్, బ్యాంకాక్ మరియు కౌలాలంపూర్‌లకు కనెక్ట్ చేస్తామని హామీ ఇచ్చారు.

సరుకు ఎగుమతులను పెంచడానికి చొరవ తీసుకున్నందుకు సభ్యులందరూ ఎంపీ మరియు విమానాశ్రయ డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కందుల నాగరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు

# తనను ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయి

### ఎన్ఐఎఫ్ఎస్ సీఈఓ సునీల్ మహంతి



విశాఖపట్నం : కందుల నాగరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు తనను ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయని ఎన్ఐఎఫ్ఎస్ సీఈఓ సునీల్ మహంతి అన్నారు. బుధవారం జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగ రాజును నేరెళ్ళకోనేరులో అయన కార్యాలయంలో ఒరిస్సా అసో సియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా సునీల్ మహంతి మాట్లాడుతూ కరోనా లాక్ డౌన్ సమయంలో వార్డు ప్రజలకు నాగరాజు చేసిన సేవలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు.కే ఎన్ ఆర్ ట్రస్ట్ పేరుతో గత పాతికేళ్లుగా అయన చేస్తున్న సేవలకు ప్రతిఫలంగా ప్రజలు కార్పొరేటర్ గా గెలిలిపించారన్నారు.రఘు కెమిస్ట్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీశ్ పాండా,వీఓబీఎస్ కార్యదర్శి మాధవ సాహు,చార్టెడ్ అకౌంటెంట్ ప్రశాంత్ కుమార్, శివరాం మహంతి, ప్రవీణ్ మహంతి తదితరులు నాగరాజు చేసిన సేవాకార్యక్రమాలను ప్రశంసించారు. తనకు చేసిన సన్మానానికి కందుల నాగరాజు కృత్ఞతలు తెలిపారు. భగవత్సం కల్పంతోనే సేవాకార్యక్రమాలు చేయగలుగుతున్నానని వినమ్రంగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో రమేష్ పాడి, డాల్ఫిన్ శంకర్,మల్లేష్, శివ, జానకి, వరలక్ష్మి, ఉమ, కుమారి, విజయ, దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిరాలు పావని కుటుంబానికి అండగా ఉంటాం



గాజువాక : అగనంపూడి శనివాడ ప్రాంతం లోని అపార్ట్మెంట్ వద్ద జరిగిన సంఘటన లో మృతి చెందిన 14ఏళ్ల బాలిక పాండ్రంకి పావని కుటుంబానికి తగిన న్యాయం జరిగేవిదంగా అండగా ఉంటామని ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు వి. విజయ సాయి రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం జరిగిన సంఘటన వద్దకు చేరుకొని పరిస్థితి ని అరా తీశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మృతి పై తల్లి దండ్రులు అనుమానాలను నివృత్తి చేయ వలసిన భాద్యత పోలీస్ లకు ఉందని అన్నారు. ఈ కేసు ను అన్ని కోణాలలో పరిశీలించి భాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. విజయసాయి రెడ్డి, నగర మేయర్ హరి వెంకట కుమారి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే నాగిరెడ్డి, ప్రభుత్వ అధికారులు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల పొంగళీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి కొడాలి నాని



శ్రీకొండాలమ్మ దేవస్థానంలో నూతనంగా నిర్మించిన పాల పొంగళీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొడాలి నాని

గుడివాడ : గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీకొండాలమ్మ దేవస్థానంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అమ్మవారి పాల పొంగళీ భవనాన్ని బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ప్రారంభించారు. ముందుగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ శ్రీకొండాలమ్మ దేవస్థానం భక్తుల ఆదరణతో అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఆలయంలో పాల పొంగళీ భవనం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆలయ నిధులతో భవన నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం నుండి కూడా అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని మంత్రి కొడాలి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బాడిగ లీలాసౌజన్య, మన్నెం అమల, పడవల వెంకటేశ్వరరావు, పామర్తి వెంకటస్వామి, డోకాల భాగ్యలక్ష్మి, వల్లూరి పద్మావతి, నారేపాలెం వెంకట నిర్మల, ఈడే విజయ నిర్మల, ఎక్స్అఫీషియో సభ్యుడు ఆర్ఎస్ఎస్ సంతోష్ శర్మ, గుడ్లవల్లేరు ఎంపీపీ కొడాలి సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు శాయన రవికుమార్, నాయకులు పెన్నేరు ప్రభాకర్, శేషం గోపి, ఎం లక్ష్మణరావు, అల్లూరి ఆంజనేయులు, రిటైర్డ్ కార్యనిర్వహణాధికారి ధర్మారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని సందర్శించుకున్న

# 79వ వార్డు కార్పొరేటర్ రౌతు



వరవాడ:ుదుర్గాష్టమి సందర్భంగా లంకెలపాలెం మరిడిమాంబ అమ్మవారిని బుధవారం 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈకార్యక్రమంలో రౌతుమూర్తి మరియు 79వ వార్డు నాయకులు గ్రామ పెద్దలు తథితర్లు పాల్గోన్నారు.

## మారేపల్లి లో కింగ్ కోబ్రా పట్టివేత

### -ఊపిరిపీల్చుకున్న గ్రామస్తులు



దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామంలోరాత్రి సమయంలో ఈర్లె రాము ఇంటి మరుగుదొడ్లు లో 12 అడుగుల భారీ గిరి నాగిని చూసి ఒక్కసారిగా ఆ వెంకి వాసులు భయభ్రాంతులకు గుర య్యారు. వెంటనే స్పందించిన స్థానికులు స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో తూర్పు కనుమల వన్యప్రాణుల సంరక్షణ సిబ్బంది సహకారంతో గంటల్లోనే ఆ పాముని పట్టి రక్షిత అటవీ ప్రాంతంలో విడిచి పెట్టినట్లు స్థానిక లు తెలిపారు. ఈ విషయమై చోడవరం అటవీశాఖ అధికారి రాంనరేష్ బిర్లంగి మాట్లాడుతూ, కింగ్ కోబ్రా అత్యంత విషపూరితమైన పాము.దీనిని గిరి నాగు అంటారు.ఎక్కువగా భారత దేశంలో ని తూర్పు కనుమలు లోను,ఆగ్నేయ ఆసియా దేశాలలో ను కనిపిస్తుంది. చిన్న చిన్న పాముల ను ఆహారంగా తింటుంది. ఈ అరుదైన పాము చోడవరం రేంజ్ పరిధిలోని మాడుగుల, వాలబు,దేవరపల్లి పరిసర ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తుంది. గత నాలుగు సంవత్సరాలుగా13 గిరి నాగులను రక్షించి రక్షిత అటవీ ప్రాంతంలో విడిచి పెట్టామని తెలిపారు. తూర్పు కనుమ వన్య ప్రాణుల సొసైటీ సహాయం తో అటవీశాఖ విజయవంతంగా కింగ్ కోబ్రా ను రక్షించడం జరుగుతుంది. ప్రజల నుండి సమా చారం వచ్చిన కొన్ని గంటల్లోనే ఈ పాము ను పట్టుకొని రక్షిత అటవీ ప్రాంతంలో విడిచి పెట్టడంలో అటవీశాఖ సిబ్బంది కృషి అభినందనీయం.

# మహిళా ఆర్ధికాభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యం

### నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మహిళా ఆర్ధికాభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. బుధవారం మాకవరపాలెంలో వైయస్సార్ ఆసరా డ్వాక్రా మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా మహిళలకు వరమన్నారు. మహిళలు ఆర్ధికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగానే ప్రతీ సంక్షేమ పథకం నేరుగా మహిళల పేరుతో అందించడం జరుగుతుందన్నారు. వైయస్సార్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథ కాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. మాకవరపాలెం మండలంలోని 1238 గ్రూపుల్లో ఉన్న 13,992 మంది డ్వాక్రా సభ్యులకు రెండో విడతగా రూ.9.25 కోట్లు మాఫీ అయిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి భవానీ, వైసిసి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, మాకవరపాలెం ఎంపిటిసి రుత్తల సర్వం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసుల పట్ల

# రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతోంది



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొయ్యూరు : ఆదివాసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందనని బిజెపి గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు ఆరోపించారు. బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తరతరాలుగా జీవిస్తున్న గిరిజనులు రేషన్‌కార్డులు, పెన్షన్లు తీసివేయడంపై సామాన్య నిరుపేద కుటుంబం పిల్లల్ని చదివించడానికి తీసుకోవడం కానీ ప్రభుత్వ పథకాలు పొందలేని గానీ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా రన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరబాబు, జిల్లా కార్యవర్గ రీమల చంద్రరావు, గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు టి.దేవన్‌రాజు, బిజెపి గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గాలి దేముడు, ఓబీసీ మోర్చ అధ్య క్షుడు, శరభయ్య, రాము, పోతురాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాం బాబు, స్వామినాయుడు, లవ రాజు పాల్గొన్నారు.

# పరవాడలో భారీ అన్న సమారాధన-విశేష స్పందన



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ సంతబయల యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి అద్వర్యంలో నిర్వహించిన దేవి నవరాత్రులు సందర్భంగా బుధవారం బారీ అన్నసభారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, యంగ్ మెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ,పరవాడ మాజీ సర్పంచ్ చుక్కరామునాయుడు హజరై వీళ్ళుచేతులుమీదగా అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ అన్నసమారాధనకు విశేషస్పందన లభించింది. అనంతరము వైసిపి సిఇసీ సభ్యులు పైల శ్రీనువాసురావు మాట్లడుతూ అన్నదానాలుకన్న అన్నదానం చాలా గొప్పదిఅన్నారు.యంగ్ మెన్స్ అసోసియేషన్ వ్యవస్ధాపకులు చుక్కరామునాయుడు మాట్లడుతూ యంగ్ మెన్స్ అసోసియేషన్ అద్వర్యంలో ప్రతిఏటా ఈదేవి నవరాత్రుల ఉత్సవాలు అంగరంఘ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు (జూనియర్ ) ,ఉపసర్పంచ్ బండారు రామారావు, రెడ్డిశ్రీనువాసురావు,పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరావు,చల్లా కనకారావు మరియు యంగ్ మెన్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## - శ్రీకొండాలమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి కొడాలి నాని

### - శేషవస్త్రాలతో సత్కరించిన వేద పండితులు



గుడివాడ : గుడ్లవల్లేరు మండలం వేమవరంలో వేంచేసి ఉన్న శ్రీకొండాలమ్మ అమ్మవారికి దసరా నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వర రావు (నాని) పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయ అర్చకులు మంత్రి కొడాలి నానికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి సమర్పించే పట్టు వస్త్రాలతో మంత్రి కొడాలి నాని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీకొండాలమ్మకు మంత్రి కొడాలి నాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో మంత్రి కొడాలి నానికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ కనుమూరి రామిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం అమ్మవారి శేష వస్త్రాలతో మంత్రి కొడాలి నానిని ఘనంగా సత్కరించారు. శ్రీకొండాలమ్మ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ శ్రీకొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా సందర్భంగా నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించామని తెలిపారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కరోనా విపత్కర పరిస్థితులు తొలగిపోవాలని ప్రార్థించారు. సీఎం జగన్మోహనరెడ్డికి అవసరమైన శక్తియుక్తులను అందజేయాలని మంత్రి కొడాలి నాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బాడిగ లీలాసౌజన్య, మన్నెం అమల, పడవల వెంకటేశ్వరరావు, పామర్తి వెంకటస్వామి, డోకాల భాగ్యలక్ష్మి, వల్లూరి పద్మావతి, నారేపాలెం వెంకట నిర్మల, ఈడే విజయ నిర్మల, ఎక్స్అఫీషియో సభ్యుడు ఆర్ఎస్ఎస్ సంతోష్ శర్మ, గుడ్లవల్లేరు ఎంపీపీ కొడాలి సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు శాయన రవికుమార్, నాయకులు పెన్నేరు ప్రభాకర్, శేషం గోపి, ఎం లక్ష్మణరావు, అల్లూరి ఆంజనేయులు, రిటైర్డ్ కార్యనిర్వహణాధికారి ధర్మారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవి అవతారంలో కన్యాకాపరమేశ్వరి

## - 5 కేజీల బంగారం, వెండి ఆభరణాలు మరియు - కరెన్సీ నోట్లతో అలంకరణ



విశాఖపట్టణం : వన్ టౌన్ లో కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యాకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవ రాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా కన్యాకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ కు తెల్లవారు ఘామున ప్రత్యేక ముగా పంచామృతాభిషేకం, విశేష పూజలు, కుంకుమార్చన జరిపిన అనంతరం మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారిని సుందరముగా 5కేజీలు బంగారం, వెండి మరియు కరెన్సీ తో అలంకరించి భక్తులకు దర్శనం కల్గించారు. గర్భాలయంలో అమ్మవారి మూలవిరాట్ ను బంగారం, వెండి మరియు కరెన్సీ (రూపాయి నుండి రెండు వేల నోటు వరకు అన్ని డినామినేషన్స) భారతదేశ కరెన్సీతోపాటు బంగారం చీర, కిరీటం, బంగారం పుష్పములుబీ వెండి బిస్కెట్స వంటివి ఉపయోగించారు. అలంకరణలో ఒక రూపాయ, ఐదు రూపాయలు, పది రూపా యలు, యాభై రూపాయలు, వంద రూపా యలు, రెండు వందల రూపాయలు, ఐదు వందల రూపా యలు, మరియు రెండువేల రూపాయల నోట్లతో అందంగా అలంకరించారు. భక్తులు తమ సొమ్మును, బంగారం, వెండి వస్తువులు అమ్మవారికి అలంకరణ నిమిత్తం జేసినట్లు శరన్నవరాత్రుల ఉత్సవ కమిటి చైర్మెన్ శ్రీ చామర్తి శ్రీధర్ తెలిపారు. ప్రతీ సంవత్సరం దసరా ఉత్సవాల్లో అమ్మవారిని మహాలక్ష్మిదేవి రూపంలో అలంకరించే సమయంలో అలంకరణ నిమిత్తం తమ సొమ్ము, బంగారం, వెండి వస్తువులు ఉపయోగించి నట్లయితే తమ వ్యాపారము అభివృద్ధి చెందుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తదుపరి వారి సొమ్ము వారికి వాపసు చేస్తామని వారు ఆ సొమ్ము తమ తమ వ్యాపార సంస్థల్లో ఉంచినట్లయితే వారికి మంచి అభివృద్ధి జరుగుతుందని ప్రగాఢ విశ్వాసమని దేవస్థాన సంఘ అధ్యక్షులు శ్రీ పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు కార్యదర్శి శ్రీ దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. గర్భాలయం ను ధనాగారంగా మార్చివేసిన అలంకరణ కనుల విందుగా వుందని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పరవసశించి పోయారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఆస్థాన పురోహితులు శ్రీ ఆర్. బి. బి. కుమార్ శర్మ గారి నేతృత్వంలో సాయంత్రం హెూమం నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుచునేందుకు ఉదయం నుండి మహిళలు, భక్తులు బారులు తీరి యున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రేపు లక్షమివారం అమ్మవారికి కాళీ మాత అలంకరణ జేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటే పార్టీకి తీవ్ర నష్టం

## - గవిరెడ్డి నాయకత్వంలోనే కలిసి పనిచేస్తాం - మండల టీడీపీ సమావేశంలో స్పష్టం చేసిన తెలుగు తమ్ముళ్ళు

## - ఇన్చార్జి మార్పులో అధిష్టానం పునరాలోచించాలని డిమాండ్



దేవరాపల్లి : పార్టీని సక్రమంగా నడిపించాల్సిన అధిష్టానమే నాయకుల మధ్య గ్రూప్ తగాదాలు పెట్టి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తోందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. మండలంలోని ఎం. అలమండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన బుధవారం మండల టిడిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలియజేశారు.2009- 21 వరకు మాడుగుల నియోజకవర్గంలో పనిచేసి, పార్టీ కష్ట కాలంలో కార్యకర్తలకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడును నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి పార్టీ అధిష్టానం పెద్ద తప్పు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఇంచార్జ్ నుంచి తప్పించడం సరికాదన్నారు. మాడుగుల నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభవం రావాలంటే రామానాయుడికే ఇంచార్జ్ పగ్గాలు అందించాలి, ఇందుకోసం పార్టీ అధిష్టానం పునరాలోచన చేయాలని అన్నారు. గవిరెడ్డి రామానాయుడు నాయకత్వంలోని తామంతా కలిసి పని చేస్తామని లేదంటే భవిష్యత్తులో పార్టీకి దూరంగా ఉంటామని మండల నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే ఖండిస్తూ తప్పును పార్టీ నాయకులకు తెలియజేసి నిర్ణయం చేసే దాన్ని ప్రతి ఒక్కరూ ఆమోదిస్తారని, ఇప్పటికైనా పార్టీ అధిష్టానం తమ ఆలోచనలు మార్చుకోవాలని తక్షణమే గవిరెడ్డి కి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించాలని వారంతా డిమాండ్ చేశారు. అంతకు ముందు సమావేశంలో కలిగొట్ల మాజీ సర్పంచ్ సినియర్ నాయకులు దొగ్గ అన్నం నాయుడు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో....

మండల పార్టీ సీనియర్ నాయకులు పోతాల పాత్రునాయుడు, సోమిరెడ్డి గోవింద, పూడి సత్యరావు, కర్రి సింహాద్రి నాయుడు, పెంటకోట అప్పలనాయుడు, గొర్రుపోటు శ్రీనివాస్, కొప్పాక కాసుబాబు, గొల్లపల్లి అర్జునరావు, కొమార బాబురావు, కిల్లి గోవింద తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పథకంలో

# లబ్ధిదారులను మోసం చేసేవిధంగా ఉంది

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం : ఇది చరిత్ర ఎరుగని ఆసరా పథకమని వైసీపీ నాయకులు డబ్బా కొడుతున్నారనికానీ ఇది ప్రజల నయవంచన పథకమని ఇప్పుడిప్పుడే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నారని. టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భీమిలిలో ఉన్న మాజీమంత్రి గంటా క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పథకంలో కూడా లబ్ధిదారులను మోసం చేసేవిధంగా ఉందని గంటా నూకరాజు అన్నారు. బిసి.ఎస్సీ.ఎస్టీ, కాపు, బ్రాహ్మణ మరియు మైనారిటీ కార్పొరేషన్ ల యొక్క నిధులను నవరత్నాలకు మళ్లించి అన్ని వర్గాల కార్పొరేషన్ లబ్ధిదారులను మోసం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన కార్పొరేషన్ల యొక్క నిధులను దారి మళ్లించి ఆసరా పథకం ద్వారా మహిళా లోకానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని గొప్పలు చెపుతోందని ఇదంతా మోసమని ప్రతీ మహిళా తెలుసుకోవాలని గంటా నూకరాజు అన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను రద్దుచేసి, బిసి, ఎస్సీ, ఎస్టీ, కాపు, బ్రాహ్మణ మరియు మైనారిటీ కార్పొరేషన్ ల లబ్ధిదారులను రోడ్డున పడేసి ఆ నిధులన్నింటిని నవరత్నాలు పేరిటా కొత్త పేర్లు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గతంలో వివిధ కార్పొరేషన్ ల ద్వారా 50 నుండి 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆ కుటుంబాలను ఆదుకొనేవని అన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి ప్రజా అవసరాలు తీర్చే పథకాలకు పంగణామాలు పెట్టి ఆ నిధులన్నింటిని నవరత్నాలు పేరిట ఇలాంటి నయవంచన ముఖ్యమంత్రిని నేనెప్పుడూ చూడలేదని అన్నారు.

కరోనా కారణంగా ప్రజలందరూ ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే, ప్రజల ఉపాధి అవకాశాలను మెరుగు పరిచే కార్పొరేషన్ ల నిధులు ప్రజలకు అందక దిక్కుతోచని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. కార్పొరేషన్ ల ద్వారా 50 నుండి 90 శాతం సబ్సిడీ రుణాలు తీసుకొని ఎంతోమంది యువత తన కాళ్లపై తాను నిలబడుతూ సమాజంలో గౌరవంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకొని బ్రతికేవారని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లేక పెడతోవ పడుతున్నారని గంటా నూకరాజు అన్నారు. అప్పు చేస్తేనే గాని పూటగడవని పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిది అయిందని అన్నారు.

# జగనన్న అమృతవాటర్ సప్లై పనులను పరిశీలించిన వైసీపీ శ్రేణులు



పరవాడ : జీవిఎమ్ సి 79వార్డు లంకెలపాలెం పరిధిలో గల గొల్లపేట గ్రామంలో జగనన్న అమృత వాటర్ సప్లై పనులను బుధవారం 79వార్డు ఇంచార్జ్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు , వైసిపి నగర యువజన ప్రధాన కార్యదర్శి సుందరపు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొట్టిని శ్రీనివాస్, బొక్క మురళి, హైస్కూల్ చైర్మన్ కరణం మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం సత్యదేవుని తరపున కనకదుర్గమ్మ వారికి పట్టు వస్త్రములు సమర్పణ





అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తరపున ప్రతీ సంవత్సరం సాంప్రదాయ పద్దతిలో అనవాయితీగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతోంది.ఇదే ఆనవాయితీ గా ఈ సంవత్సరం కూడా దుర్గమ్మకి అన్నవరం శ్రీ వీరవేంకట సత్యన్నారాయణస్వామి వారు తరపున బుధవారం పసుపు,కుంకుమ,పట్టు వస్త్రాలను ఇంద్రకీలాద్రి పై కొలువై యున్న కనకదుర్గమ్మకు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర.త్రినాధరావు, దేవస్థానం పాలక మండలి సభ్యులు,పిఆర్వో కొండలరావు సమర్పించారు.

# ప్రజలే పాలకులు..అధికారులు సేవకులు

## 16వ వార్షకోత్సవ సభలో డిఎస్పీ భీమారావు




కాకినాడ : నగరంలోగల స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహం నందు భారీ స్థాయిలో హాజరైన ఫోరమ్ ఫార్ ఆర్ టి ఐ కార్యకర్తలతో ఎంతో అట్టహాసంగా నిర్వహించిన మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన కాకినాడ డిఎస్పీ భీమారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి గా ప్రజలే పాలకులనీ, అధికారులు సేవకులు మాత్రమే నన్నారు. కాకినాడ నగరం లోని ఆర్ అండ్ బి లో సమాచార హక్కు చట్టం 16 వ వార్షికోత్సవ కార్యక్రమం ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ భీమారావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రభుత్వ జవాబుదారీతనానికి పారదర్శకతకు నిదర్శనంగా ఉంటుందని చెప్పారు. భారత ప్రభుత్వం కల్పించిన సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాక ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ వ్యవస్థాపకులు దివంగత నేత చేతన ను గుర్తు చేసుకుంటూ తాను స్థాపించిన సంస్థ సమాజంలో ఇంతటి కీలకంగా మారడం ఎంతో సంతోషకారం అన్నారు.చేతన చెప్పిన సహా చట్టం శిక్షణా తరగతులు తాను కూడా విన్నానని తెలిపారు.

## కాపు సామాజిక వర్గం కోసం కేటాయించిన స్థలంలో

# కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం తగదు

## భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : ఎండాడ లో కాపు సామాజిక వర్గం కోసం కేటాయించిన ఎకరం స్థలంలో ఎం.పి విజయసాయిరెడ్డి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం తగదనీ భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధ వారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివియంసి 8 వార్డ్ ఎండాడ దిశా పోలీస్ స్టేషన్ ప్రక్కన కాపు సామాజిక వర్గం కోసం అప్పటి మంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాపుల కోసం ఆ స్థలం కేటాయించారనీ అన్నారు. వైకాపా ప్రభుత్వం కాపుసామాజిక వర్గం ను అభివృద్ధి చేస్తామని ఒకపక్క చెపుతూ మరో పక్క వారికి కేటాయించిన స్థలంలో శంఖుస్థాపనలు చేయడం సరికాదని చెప్పారు. వైకాపా పార్టీ లో ఎందరో కాపు వర్గానికి చెందిన నాయకులు ఉన్నారని, వారు ఇప్పుడు ఏమి సమాధానం చెపుతారో తెలపమనీ అన్నారు. ఇచ్చిన వసతులను లాక్కోవడం వైకాపా పార్టీ నాయకులకు ఆలవాటేననీ ఎద్దేవా చేశారు. దీనిపై విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కాపుసంఘం నాయకులు స్పందించాలనీ ఆయన కోరారు. 98వ వార్డు కార్పోరేటర్ పి.వి నర్సింహం మాట్లాడుతూ కాపుసామాజిక వర్గం కోసం కేటాయించిన స్థలంలో శంఖుస్థాపన చేయడం వైఎస్సార్ పార్టీ నాయకులకు తగదనీ అన్నారు.తెలుగు దేశం పార్టీ హయాంలో కాపులకు ఎన్నో అవకాశాలు కల్పించిందనీ,కానీ వైకాపా ప్రభుత్వం కాపులకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, డి. సిద్దార్థ వర్మ, కుమార్ ,కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ ,దౌలపల్లి హరీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ ఆసరా తో మహిళలకు ఆర్థిక స్వావలంబన



- ఉత్తరంలో ఆసరా లబ్ధిదారులతో భారీ ర్యాలీలు
- రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు
- డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చెక్కులు పంపిణీ చేసిన కేకే రాజు

విశాఖపట్నం : వైయస్ఆర్ ఆసరాతో ప్రతి ఇంట్లో మహిళలకు ఆర్థిక స్వావలంబన కలుగుతోందని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండో విడత ఆసరా వారోత్సవాల్లో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం లో భారీ ర్యాలీలు నిర్వహించారు. బుధవారం మురళీనగర్ వర్మ కాంప్లెక్స్ నుండి మాధవధారలో గల మాధవస్వామి కళ్యాణ మండపం వరకు 47, 48, 49, 50, 51, 53, 54 వార్డులకు సంబంధించిన లబ్దిదారులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మాధవ స్వామి కల్యాణ మండపంలో మీటింగ్ ఏర్పాటు చేసి డ్వాక్రా అక్క చెల్లమ్మలకు డ్వాక్రా రుణమాఫీ చెక్కులు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకంలో 7.97 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని,78.97 లక్షల స్వయం సహాయక సంఘ సభ్యులకు 6440 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 2848 స్వయం సహాయక సంఘాల్లోని, 30033 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు,19.34 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. మహిళలందరూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తే ఆ కుటుంబం బాగుంటుందని తద్వారా ఆ కుటుంబంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉంటుందని నా కోరిక.మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూడా అదే కోరిక అని తెలిపారు.ఏ బిడ్డా చదువుకు దూరం కాకూడదనే సదుద్దేశంతో అమ్మ ఒడి పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 47, 48, 49, 50, 51, 53, 54 వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు,

సీనియర్ నాయకులు,డైరెక్టర్లు. మహిళాలు మరియు సీ ఓ లు. ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.



**- వైయస్.ఆర్ ఆసరా లబ్ధిదారులతో భారీ ర్యాలీ**

వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 55 వార్డులకు సంబంధించిన వైఎస్ఆర్ ఆసరా లబ్దిదారులు బుధవారం మధ్యాహ్నం అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్ ఆర్చ్ దగ్గర నుండి షాదీఖానా కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు.అనంతరం షాదీఖానా కళ్యాణమండపం లో ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులకు కె కె రాజు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లమ్మ కళ్ళల్లో సంతోషాలు నింపడమే ధ్యేయంగా వారికి ఆర్థిక స్వావలంబన కలిగించి ఆకుటుంబానికి వెన్నుదన్నుగా ఉండాలని సదుద్దేశంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆసరా పథకం ద్వారా ప్రతి లబ్దిదారుని అకౌంట్ లో నేరుగా నగదు జమ అయ్యే విధముగా చేసి ఇచ్చిన మాట కట్టుబడిన మన ముఖ్యమంత్రి కి మనమందరం ఋణపడి వుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి ,జీవీఎంసీ జోనల్ కమిషనర్ శివప్రసాద్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఏ పీ డి పైడితల్లి, సీ డి ఓ పద్మావతి,14వ వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, వివిధ వార్డుల కార్పొరేటర్లు,జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**బెల్టు షాపుల జోరు ... మహిళల బేజారు**

కాకినాడ : అమ్మకాలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి.ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్ డ్యూటీ ఫైడ్ మద్యం సీసాలను తెచ్చి రెట్టింపు ధరలకు అమ్ముతున్నారు. ప్రధానంగా ఈ తరహా అమ్మకాలు తూర్పుగోదావరి జిల్లా కొత్త పేట మండలంలో హెచ్చుగా సాగుతున్నాయి.మండలంలో అవిడి గ్రామంలో కిళ్లీ దుకాణాలు, సోడా బడ్డీలు, హొటళ్ళు, ఇళ్ళలో సైతం బెల్టు షాపులు పెట్టి ఇతర రాష్ట్రాల చెందిన మద్యం సీసాలను విక్రయిస్తున్నారు. అవిడి రేవులో ఓ హొటల్లో అల్పాహారం (టిఫిన్) మాటున మద్యం విక్రయిస్తున్నారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో చీపులిక్కర్ బాటిళ్ళను తెచ్చి రూ .50 అదనంగా వేసుకుని రూ.200 లకు అమ్ముతున్నారు. రోడ్డులో ఓ ఇంట్లో ఒక మహిళ యధేచ్ఛగా బెల్టు షాపు నిర్వహిస్తోంది.

# ఆర్‌హెచ్ఐ మాగ్నెసీటా వైజాగ్ ప్లాంట్ విస్తరణ

## ప్రకటించిన ఎండీ అండ్ సీఈవో ప్రమోద్‌సాగర్




విశాఖపట్నం : రిఫ్రాక్టరీ ఉత్పత్తులు మరియు పరిష్కారాలు లో విశ్వ అధినేత, ఆర్‌హెచ్ఐ మాగ్నెసీటా, ఈరోజు తమ విశాఖ పట్నం ప్లాంట్ ను ప్రస్తుత సంవత్సరంలో రూ.50 కోట్ల పెట్టుబడితో విస్తరిస్తున్నట్లు ప్రకటించినది.ఈ పెట్టుబడి రాబోయే స్వల్ప కాల వ్యవధిలో ప్లాంట్ ఉత్పాదక సామర్థ్యతను 33% పెంచించుటకు దారితీస్తుంది. కంపెనీ యొక్క వ్యూహాత్మకమైన చొరవలో భాగమైన ఈ విస్తరణ ప్రభుత్వం వారి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మద్దతు అందిస్తుంది. ప్రమోద్ సాగర్, ఎండి అండ్ సి ఈ ఓ , ఆర్ హెచ్ ఐ మాగ్నెసీటా ఇండియా లిమిటెడ్ వారు ఈ విస్తరణ కార్యక్రమం గురించి విలేఖరులుతో మాట్లాడుతూ, మా గ్లోబల్ ఉత్పాదకత నెట్ వర్క్ నందు వైజాగ్ సౌలభ్యత సౌలభ్యత అత్యంత ప్రాముఖ్యతను సంతరించు కున్నది. భారతదేశంలోని నెట్ వర్క్ మరియు అంతర్జాతీయ మార్కెట్ లోని ఖాతాదారులకు మా ప్లాంట్ ఇప్పటికే హై అల్యూమినా బ్రిక్స్ సరఫరా చేస్తున్న ప్రముఖ సరఫరాదారుగా నిలిచి ఉన్నది. భారతదేశం, పశ్చిమ ఆసియా మరియు ఆఫ్రికా విస్తృత ప్రాంతం కొరకు హై అల్యూమినా బ్రిక్స్ ఉత్పాదక హబ్ (కేంద్రం)గా పటిష్ట పరచుటకు ప్లాంట్ సామర్థ్యతను పెంపొందిస్తున్నాము. ఈ విస్తరణ భారత ప్రభుత్వపు ఆత్మనిర్భర్ ఇండియా పిలుపు దిశగా సాగుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టు విస్తరణ కార్యక్రమ పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో ప్లాంట్ నందు కొత్త టన్నెల్ కిలన్ (కొలిమి) మరియు కోక్ ఓవెన్ పనిచేయించుట లక్ష్యంగా కంపెనీ ముందుకు సాగుతున్నది. ఈ విస్తరణ పనులు పూర్తయితే, ప్లాంట్ ప్రస్తుత వార్షిక సామర్థ్యం 67,200 టన్నులు నుండి 81,200 టన్నుల స్థాయికి వృద్ధి చెందుతుంది. ఈ ప్లాంట్ సంపూర్ణ ఉత్పాదనలో 37% అంతర్జాతీయ మార్కెట్లలోని ఆర్ హెచ్ ఐ మాగ్నెసీటా యొక్క వివిధ ఖాతాదారులకు ఎగుమతి అవుతున్నాయి మరియు మిగిలినది భారతదేశంలోని భారీ స్టీల్, సిమెంట్, గ్లాస్ మరియు నాన్ -ఫెర్రస్ మెటల్స్ తయారీదారులకు సరఫరా అవుతున్నాది. అన్నారు. ఇంకనూ శ్రీ సాగర్ మాట్లాడుతూ, ఉత్పాదకత మరియు నాణ్యతా ప్రమాణాలు పెంపొందించుటకు రాబోయే సంవత్సరంలో ప్లాంట్ నందు మా పెట్టుబడులు ఇంకనూ కొనసాగిస్తాము మరియు ప్లాంట్ నందు అత్యంత ఆధునికమైన ఆటోమేషన్ సాంకేతికతలు ప్రవేశపెట్టుటకు అధిక ప్రాధాన్యత ఇస్తాము అన్నారు. ఈ ప్లాంట్ ఇంతకుపూర్వం ఆర్ హెచ్ ఐ మాగ్నెసీటా అనుబంధ సంస్థ అయిన ఆర్ హెచ్ ఐ క్లాసిల్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్య నియంత్రణలో ఉండేది. పూర్వపు ఈ ప్రైవేట్ కంపెనీ చట్టపరమైన విలీన ప్రక్రియ ద్వారా, గ్లోబల్ రిఫ్రాక్టరీ యొక్క భారతదేశపు మరొక అనుబంధ సంస్థ ఓరియంట్ రిఫ్రాక్టరీస్ లిమిటెడ్ నందు ఇటీవలే విలీనమైనది మరియు ఒక విలీన పబ్లిక్ లిస్టెడ్ ఎంటైటీ గా రూపొందుటకు ఆర్ హెచ్ ఐ మాగ్నెసీటా ఇండియా లిమిటెడ్ గా మారినది. ఇక ఇప్పటినుండి ఈ ప్లాంట్ ఆర్ హెచ్ ఐ మాగ్నెసీటా ఇండియా లిమిటెడ్ వారి ప్రత్యక్ష యాజమాన్య నియంత్రణ పరిధిలో ఉంటుంది.

**ఆర్‌హెచ్ఐ మాగ్నెసీటా ఇండియా లిమిటెడ్ గురించి :**

ఆర్‌హెచ్ఐ మాగ్నెసీటా ఇండియా లిమిటెడ్, స్టీల్, సిమెంట్, నాన్-ఫెర్రస్ మెటల్స్ మరియు గ్లాస్ లతోసహా విస్తృత శ్రేణి పరిశ్రమలలో 1200 డిగ్రీల సెంటీగ్రేడ్ పైబడిన హెచ్చు ఉష్ణోగ్రత ప్రక్రియల కొరకు హై-గ్రేడ్ రిఫ్రాక్టరీ ఉత్పత్తులు, సిస్టమ్స్ మరియు పరిష్కారాలు క్లిష్టతరమైనవి అందించే ప్రముఖ గ్లోబల్ సరఫరాదారులు. ఇందులో భారీ పారిశ్రామిక ఖాతాదారులు కొరకు మెగ్నీసియా మరియు అల్యూమినా ఆధారిత బ్రిక్స్ మరియు మిశ్రమములు ఉన్నాయి అదేవిధంగా ఐసోస్టాటిక్ ఉత్పత్తులు మరియు స్లయిడ్ గేట్లు వంటి ప్రత్యేక రిఫ్రాక్టరీ ఊత్పత్తులు వున్నాయి. ఆర్‌హెచ్ఐ మాగ్నెసీటా ఇండియా లిమిటెడ్ దేశ వ్యాప్తంగా 4 రాష్ట్రాలలో బివాండీ, కటక్, వైజాగ్ మరియు ముంబయి ప్రదేశాలలో తమ తయారీ ప్లాంట్స్ ను మరియు 2000 పైగా పటిష్టమైన నిపుణులైన పని సిబ్బందిని, 4 ప్రధాన కార్యాలయాలు, 2 ఆర్ అండ్ డి కేంద్రాలు మరియు 26 సైట్ ఆఫీసులు కలిగి భారతదేశంలోని మరియు 75 దేశాలకు పైబడిన ఖాతాదారులకు తమ సేవలను అందిస్తున్నది.

ఈ కంపెనీ బిఎస్ఈ మరియు ఎన్ఎస్ఈ జాబితాలలో చేరి ఉన్నది.

# ఉచిత డెంటల్ క్యాంపు



భీమునిపట్నం : ఒమిడ్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ కైరోస్ కంపెనీ ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ డెంటల్ హాస్పటల్ నుండి డాక్టర్ కిన్నెరేష్ భీమిలి క్రాస్ రోడ్ జంక్షన్ లో వికలాంగుల పిల్లలకు ఉచితంగా డెంటల్ చెకప్ లు చేసి ఉచితంగా మందులు అందజేశారు.ఈ క్యాంపు లో ఏభై మంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న కేంద్రం



దేవరపల్లి : కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తుదని సిపిఐ మండల కార్యదర్శి.గరికిన రాజు అన్నారు. సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యం విధానాలకు వ్యతిరేకముగా పాలనా కొనసాగిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించవలసిన సమయం ఆసన్నమైందని, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు చేతిలో డబ్బులు లేక కొనుగోలు శక్తి పడి పోయిందని నిరుద్యోగం పెరుగుపోయిందని అన్నారు బ్యాంకులు, ఇన్సూరెన్సు, టెలీకామ్, రైల్వే, ఎయిర్ పోర్ట్ లు ప్రైవేటకరిం చడంతో పాటు రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులను అనుమతించడం దేశానికీ ప్రమాదకారం అన్నారు. సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల అధికారులను కేంద్రం లాకుంటుందని అన్నారు జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని 12 నెలల్లో తీసుకోవాలనుకున్న అప్పుల్లో 97 శాతాన్ని నాలుగు నెలల్లోని తీసుకున్నారని పేర్కొన్నారు.

ఇప్పుడు రాష్ట్రంపై ఏకంగా రూ.5 లక్షల కోట్లు అప్పులు భారం మో పేరని కాంట్రాక్టర్లకు రూ.80 వేల కోట్లు బిల్లులు చెల్లించవలసి ఉందన్నారు. ఉద్యో గులకు ఒకటో తేదీన జీతాలు రావడం లేదని జగన్ మార్పు పాలనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కే రవి ఎస్.శివ ఎం.సురేష్ లక్ష్మణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో రాజశ్యామల

## - విశాఖా శారదాపీఠంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి మహోత్సవములు
## - ప్రత్యేకంగా వనదుర్గ హోమం



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠంలో రాజశ్యామల శరన్నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. స్వర్ణ కలశం, పద్మాలు చేతపట్టిన శ్రీ మహాలక్ష్మి అవతారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర స్వామి పూజలు చేశారు. భక్తజనంలో భీతిని తొలగించి ధైర్యాన్ని నింపేందుకు వనదుర్గ హోమం చేపట్టారు. 8వందల మూల మంత్రాలతో హవనం చేశారు. అలాగే విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన శత చండీయాగం, శ్రీమత్ దేవీ భాగవత పారాయణ, వేద పారాయణ, నవావరణ అర్చన శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి సర్రాజు, చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్యరాజు, ఒడిశా మంత్రి నభా కిషోర్ దాస్ తనయుడు విశాల్, ద్రోణంరాజు శ్రీనివాస్ తనయుడు శ్రీ వత్సవ తదితరులు పీఠాన్ని సందర్శించి శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొన్నారు.





# సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీవారు



తిరుమల: తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు దర్శనమిచ్చారు. శ్రీవారు ఎర్రటి పూలమాలలు ధరించి భక్తులకు అభయ ప్రదానం చేశారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు. సూర్యప్రభ వాహనంలో ఉండే నారాయణుడిని దర్శించే భక్తులకు ఇతోధిక భోగభాగ్యాలు, సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని ప్రతీతి. కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి వారి వాహన సేవలు నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
## - రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి



ములగాడ : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం ముందుకు పోతుందని, అందుకు పక్కా ప్రణాళిక తో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నట్లు ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డ్ మంచి నీటి సరఫరా విభాగం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి పారిశ్రామిక ప్రాంతంలో గల 59, 60, 62వ వార్డులలో గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన 24గం నిరంతరం మంచినీటి సరఫరా పథకం మధ్యలోనే నిలిచిపోవడంతో ఆ పథకానికి 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి 3 కోట్ల 16 లక్షల రూపాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు పునః నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు ఎక్కడా రాజీపడేది లేదన్నారు. అలాగే స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. 60వ వార్డ్ కార్పొరేటర్ పి వి సురేష్ తన దృష్టి కి తీసుకొచ్చిన ప్రజాసమస్యలపై స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంతంలో మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా 24 గంటలు నీటి సరఫరా జరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి, కమీషనర్ డాక్టర్ జీ సృజన, జోన్-5 కమీషనర్ ఎం మల్లయ్యనాయుడు, కార్పొరేటర్లు డాక్టర్ పీవీ సురేష్, బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, గల్లా చిన్నా, గులివిందల లావణ్య, నాయకులు బద్రీనాథ్ డిపో సత్యనారాయణ పుర్రి సురేష్, చుక్క వరలక్ష్మీ, స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఈనెలాఖరు వరకు రాత్రిపూట కర్ఫ్యూ

అమరావతి: ఏపీలో ఈనెలాఖరు వరకు రాత్రిపూట కర్ఫ్యూను పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబరు 31 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని స్పష్టం చేస్తూ వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. కొవిడ్ నిబంధనల మేరకు అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5గంటల వరకు కర్ఫ్యూ కొనసాగుతుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

సభలు, సమావేశాలు, వివాహాల లాంటి శుభకార్యాలకు గరిష్ఠంగా 250 మంది వరకు అనుమతి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అయితే కొవిడ్ నిబంధనలు పాటిస్తూ ఈ తరహా వేడుకలకు ఇతర కార్యక్రమాలకు హాజరుకావొచ్చని తెలిపింది.

# సమాజ సేవలో ఉదయించిన బాలభానుడు








సింహాచలం: కొందరు తమకోసం తాము జీవిస్తుంటారు. మరికొందరు ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపెందుకు తమ జీవితాన్ని త్యాగం చేస్తుంటారు.అటువంటి వారిలో రెండవ వర్గానికి చెందిన వారే సామాజిక కార్యకర్త విజినిగిరి.బాలభానుమూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,విశాఖపట్నం జిల్లా, సింహాచలం పరిధి విజినిగిరిపాలెం గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో అప్పారావు & జగదాంబ పుణ్య దంపతులకు 1976 ఆగస్టు 19న మొదట సంతానంగా జన్మించారు. 1992 సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన తరువాత కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల వలన చదువు నిలిపివేసి గత 28 సంవత్సరాలుగా మార్కెటింగ్ ఫీల్డ్ లో సేల్స్ మేన్ గా ఉద్యోగం నిర్వహిస్తున్నారు. 2007లో వివాహం జరిగింది.భార్య సావిత్రి వృత్తి పరంగా హెూంగార్డు, వీరికి ఇద్దరు పిల్లలు: కుమార్తె గీతాశ్రీ(14) కుమారుడు రోహిత్ మోక్షజ్ఞ (13). పువ్వు పుట్టగానే పరిమళిస్తున్నట్లుగా చిన్నతనం నుండి సమాజసేవపై మక్కువ చూపిస్తూ సమాజసేవే ఊపిరిగా జీవిస్తూ 2009 నుండి వారి ఇద్దరు సంపాదనతో కుటుంబ పోషణతోపాటు కొంత సొమ్మును ప్రతి నెల సమాజ సేవకు కేటాయిస్తూ స్నేహితులు మరియు దాతలు సహకారంతో బాలభానుమూర్తి గత 12 సంవత్సరాలు సమాజానికి సేవలు అందిస్తున్నారు. నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీతో పాటు క్షవరాలు చేయించటం నిరుపేద కుటుంబాలకు బియ్యం బస్తాలు పంపిణీ అనాథ బాలబాలికలకు పుస్తకాలు,రగ్గులు, భోజనం, అనాథ వృద్ధ ఆశ్రమంలో ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ కి మెడిషన్, మరియు పండ్లు పంపిణీ, హుదూద్ 2014 ప్రకృతి వైపరీత్యంలో ఉన్నవారికి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తు మార్పిడి కార్యక్రమం నిర్వహించారు.నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ. నిరాశ్రయులకు సహాయం చేయడం అతని దైనందిన జీవితంలో ఒక భాగం. గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.గత 5 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

కోవిడ్ -19 సమయంలో సామాజిక కార్యకలాపాలు మాస్కులు మరియు శానిటైజర్లు పంపిణీతో పాటు మూగజీవాలు, పేద ప్రజలు, బిచ్చగాళ్ళు మరియు ప్రయాణికులకు ఆహారాన్ని అందజేయడంబీ పిల్లల సంరక్షణ కేంద్రంలో బియ్యం మరియు కిరాణా సరుకులు పంపిణీ చేస్తూ నిరాశ్రయులకు పాదరక్షలు, పంపిణీబీ చిరు వ్యాపారులకు ఓఆర్ యస్ ఎనర్జీ డ్రింక్స్ , వృద్ధులకు కొబ్బరిబొండాలు పంపిణీ, అనాధ కోడె దూడలకు మేత అందజేయడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు దాతలు సహకారంతో చేయడం ఆయన ప్రత్యేకత బాలభానుమూర్తికి సుమారు రెండువందల అవార్డులు లభించాయి. ప్రతి ఒక్కరూ సమాజ సేవను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని బాలభానుమూర్తి నేటి యువతరానికి సందేశం ఇస్తున్నారు.ఈ సమాజం మనకేమిచ్చిందని ప్రశ్నించేముందు మనం ఈ సమాజానికి ఎంతవరకు మేలు చేశామో ప్రతిఒక్కొరు ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచిస్తూ ఊపిరి ఉన్నంతవరకు సమాజానికి సేవ చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.









## విజయసాయిరెడ్డికి వినతి పత్రం
# అందజేసిన కెకె రాజు



సీతమ్మధార : రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ని సీతమ్మదారలో గల క్యాంపు కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు కలసి విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా

గులాబ్ తుఫాన్ కారణంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వివిధ వార్డుల్లో దెబ్బతిన్న ఇళ్ళు,రోడ్లు, డ్రైనేజీ,రక్షణ గోడలు వెంటనే మరమ్మత్తులు చేపట్టే విధముగా చర్యలు తీసుకోవాలని అలాగే నియోజకవర్గంలో చేపట్ట వలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన గురించి వివరాలను ఈ లేఖలో పొందుపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,14వార్డు కార్పొరేటర్ కశారి అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు పెద్ద మనసుతో క్షమించాలి

విజయవాడ: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస రావు బుధవారం దర్శించకున్నారు. దర్శనానంతరం మంత్రి మాట్లాడుతూ.. 'అమ్మవారి కృపా కటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించా. మంగళవారం మూలా నక్షత్రం రోజున లక్ష మందికి పైగా మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నిన్న అధిక సంఖ్యలో భక్తులు వచ్చినా చివరి భక్తుడి వరకు దర్శనం కల్పించాము. అందుకు సహకరించిన రెవెన్యూ, పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని మంత్రి వెల్లంపల్లి అన్నారు.

**భక్తులు పెద్ద మనసుతో క్షమించాలి: డీజీపీ**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని డీజీపీ గౌతమ్ వాంగ్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పొందారు. దర్శనానంతరం డీజీపీ మాట్లాడుతూ.. దసరా నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది. చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయి. వాటిని భక్తులు పెద్ద మనసుతో క్షమించాలి. దసరా శరన్నవరాత్రిలో పోలీసుల పాత్ర చాలా కీలకమైంది. విధి నిర్వహణ నిర్వహిస్తున్న పోలీసులందరికీ నా కృతజ్ఞతలు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com